తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
12 అక్టోబర్ 2026
పేజీలు - 12

# మిస్టరీ వీడేదెప్పుడు?

- అశోక్ ఉదంతంపై అంతులేని ఉత్కంఠ!
- మూడు రోజులు గడిచినా లభించని ఆచూకీ..
- మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు..
- అందుబాటులో లేని ముగ్గురు యువకులెక్కడ..?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాముత్తారం, (జనంసాక్షి):** అడవిలోకి వెళ్లిన రైతు ఏమయ్యాడు? విద్యుత్ తీగలకు బలయ్యాడని అనుమానిస్తున్న అశోక్ మృతదేహం ఎక్కడుంది? మూడు రోజులుగా గాలిస్తున్నా ఎలాంటి ఆచూకీ లభించకపోవడానికి కారణమేంటి? ఘటన జరిగిన ప్రాంతంలో ఉన్నట్లు చెబుతున్న ముగ్గురు యువకులు ఎక్కడున్నారు? జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్‌పల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన ఇప్పుడు మిస్టరీగా మారింది. అడవిలో ఏం జరిగిందన్న దానిపై రకరకాల అనుమానాలు వ్యక్తమవుతుండగా, జడల అశోక్ ఆచూకీ కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల్లో ఆందోళన అంతకంతకూ పెరుగుతోంది.

### నిన్నటి నుంచి నేటికీ అదే ప్రశ్న.. అశోక్ ఎక్కడ?

పోడు భూమిని సాగు చేసుకునేందుకు అడవిలోకి వెళ్లిన అశోక్ అదృశ్యమై మూడు రోజులు గడుస్తున్నా ఆచూకీ లభించకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది.





అడవిలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు అతడు బలై ఉంటాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నా, అందుకు సంబంధించిన వాస్తవాలు ఇంకా నిర్ధారణ కాలేదు. ఒకవేళ విద్యుత్ తీగల కారణంగా ప్రమాదం జరిగితే అక్కడ ఏం జరిగింది? అశోక్ మృతిచెందాడనే అనుమానాలకు ఆధారాలేమిటి? మృతదేహం ఎందుకు లభించడం లేదు? అనే ప్రశ్నలకు సమాధానాలు దొరకాల్సి ఉంది. గాలింపు కొనసాగుతున్నా ఫలితం కనిపించకపోవడం ఈ కేసులో ఉత్కంఠను మరింత పెంచుతోంది.

### అడవిలో ఏం జరిగింది?

అశోక్ అదృశ్యమైన సమయంలో అడవిలో ఉన్నట్లు చెబుతున్న ట్రాక్టర్లు, డోజర్లు, ఇతర వ్యక్తుల వివరాలు ఈ ఘటనలో కీలకంగా మారాయి. భూమిని చదును చేసేందుకు వెళ్లినవారు ఎప్పుడు అక్కడికి చేరుకున్నారు? అశోక్‌ను చివరిసారిగా ఎవరు చూశారు? ఘటన జరిగినట్లు అనుమానిస్తున్న ప్రాంతంలో విద్యుత్ తీగలు ఉన్నాయా? ఉంటే వాటిని ఎవరు అమర్చారు? ప్రమాదం జరిగిందని భావిస్తున్న సమయంలో అక్కడున్నవారు ఏం గమనించారు? ఇలాంటి ప్రశ్నలకు స్పష్టత వస్తేనే ఘటన వెనుక ఉన్న వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.

### ముగ్గురు యువకుల ఆచూకీపై ఉత్కంఠ..

యామన్‌పల్లికి చెందిన ముగ్గురు యువకులు అందుబాటులో లేరన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమైంది. అశోక్ అదృశ్యమైన ఘటనతో వీరి గైర్హాజరీకి ఏమైనా సంబంధం ఉందా? వారు ఎక్కడున్నారు? వారికి ఘటన గురించి ఏమైనా సమాచారం తెలుసా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే, యువకులు కనిపించకపోవడానికి ఈ ఘటనే కారణమని చెప్పడానికి ఇప్పటివరకు నిర్ధారిత ఆధారాలు లేవు. వారి ఆచూకీ, ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల విచారణలో స్పష్టమవ్వాల్సి ఉంది. మిగతా 12లో..



## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

- అడ్డుకున్న పోలీసులు..

**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 11(జనం సాక్షి)** :భారత దేశ కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని తన పదవి నుండి వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు ఆదివారం  ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు  జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు అంతలోనే పోలీసులు వచ్చి అడ్డుకున్నారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ భారత దేశంలో ఎస్ఐఆర్ అనే పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ గణేష్ కుమార్ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మోడీ అమిత్ షా అందరూ కుట్ర పన్ని దేశంలో అక్రమంగా 13, కోట్ల ఓట్లు ను తొలగించారన్నారు ఈ దేశంలో బతికున్న వారి ఓట్లను తొలగించడం ఎంత వరకు సమంజసం అన్నారు ఇంత దుర్మార్గమైన కుట్ర కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమారు ఇద్దరు కుమ్మక్కై ఓట్లను తొలగించారు అన్నారు  వ్యక్తులు బ్రతికుండగానే ఓట్లను ఎందుకు తొలగించారన్నారు ఎస్ ఐ ఆర్  పేరుతో దేశంలో భారీ కుట్ర కేంద్ర ప్రభుత్వం జ్ఞానేష్ కుమార్ చేస్తున్నారన్నారు మళ్ళీ కేంద్రంలో బిజెపి  అధికారలోకి మిగతా 12లో..

# గిరిజన యువత అభివృద్ధికి చదువే బలమైన ఆయుధం

- బాలికల విద్యకు తల్లిదండ్రులు ప్రాధాన్యమివ్వాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**సిరికొండ అక్టోబర్ 11 (జనంసాక్షి) :** ఆదివాసీ గ్రామాల సమగ్ర అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, గిరిజన యువత జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చదువే బలమైన ఆయుధమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బాలబాలికలు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిరికొండ మండలం కోసుపటేల్ గూడ గ్రామంలో ఇంద్రవెల్లి అమరవీరుడు పెందూర్ మచ్చు కుటుంబ సభ్యులైన దుర్గాబాయి--ఆనంద్ రావు దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కల్వర్టు, ఇతర మరమ్మత్తుల పనులకు భూమిపూజ చేశారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కోసుపటేల్ గూడలో గతంలో ఎల్-3గా ఉన్న లబ్ధిదారుల జాబితాను ఎల్-1కు మార్పు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలు, వీవోలు, అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన నూతన భవనాల నిర్మాణాలతో పాటు పెండింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులు మిగతా 12లో..

# క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, స్నేహభావం, లక్ష్యసాధనను నేర్పుతాయి




- ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11(జనంసాక్షి ):** క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, స్నేహభావం, లక్ష్యసాధనను నేర్పుతాయని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆదర్శ క్రీడా పాఠశాలలో జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితిక పంత్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి లతో కలిసి 12వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ - 2026 పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, జెండా ఊపి ప్రారంభిచారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నారని తెలిపారు.

వార్త మెయిన్ 7లో

# మన్కుగూడలో విబి జీ రామ్ పథకం పనులకు శ్రీకారం

## ప్రతి కూలీకి పారితోషికం అందేలా కృషి చేస్తా: సర్పంచ్ కుమ్ర దేవ్ షావ్ పటేల్



**జైనూర్, అక్టోబర్11(జనం సాక్షి)** జైనూర్ మండలంలోని మన్కుగూడ గ్రామపంచాయతీ పరిధిలో విబి జీ రామ్ పథకం పనులకు గ్రామ సర్పంచ్ కుమ్ర దేవ్ షావ్ పటేల్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పథకం కింద పనిచేసే ప్రతి కూలీకి పారితోషికం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. విబి జీ రామ్ పథకంలో భాగంగా వ్యక్తిగత, సామాజిక ఇంకుడు గుంతలు, చేలలో ఊట కుంటలు తదితర పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ పథకం ద్వారా ఉపాధి పొందే కూలీలు భాగస్వాములై పనులను విజయవంతం చేయాలని కోరారు.

**తొమ్మిది నెలల్లో పలు అభివృద్ధి పనులు**

మన్కుగూడ గ్రామపంచాయతీలో గత తొమ్మిది నెలల కాలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు సర్పంచ్ వివరించారు. గ్రామంలో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం కోసం మోటార్ల కొనుగోలు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు.రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని సభాముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులను అడిగి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.సర్పంచ్ పదవీకాలంలోని తొలి తొమ్మిది నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్ర దేవ్ షావ్ పటేల్, సీనియర్ మేట్ కుమ్ర దేవ్ రావ్, గోడం సంజీవ్, బాపురావ్, విబి జీ రామ్ పథకం కూలీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆసుపత్రి తరలిస్తే ఆందోళన తప్పదు: మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

- డిస్పెన్సరీ తరలింపు కుట్రలపై మండిపాటు
- ఆసుపత్రిని ఇక్కడే కొనసాగించాలని డిమాండ్



**తాండూర్, అక్టోబర్ 11(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూరు మండలం మాదారం టౌన్‌షిప్‌లోని సింగరేణి ఆసుపత్రి (డిస్పెన్సరీ)ని ఇక్కడి నుంచి తరలించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఒకవేళ ఆసుపత్రిని తరలిస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హెచ్చరించారు. ఆదివారం ఆయన మాదారం టౌన్‌షిప్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సింగరేణి ఆసుపత్రిని సందర్శించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దుర్గం చిన్నయ్య మీడియాతో మాట్లాడుతూ.. మాదారంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న సింగరేణి డిస్పెన్సరీని ఇక్కడి నుంచి తరలించాలని చూడడం దుర్మార్గమన్నారు. ఆసుపత్రిని తరలిస్తే స్థానికంగా ఉన్న కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు తీవ్ర ఇబ్బందులు తప్పుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వైద్యం అందించే పరిస్థితి కూడా లేకపోతే కార్మికుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. డిస్పెన్సరీని ఎక్కడికీ తరలించకుండా స్థానిక ప్రజలకు అందుబాటులోనే కొనసాగించాలని, ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు, ప్రజలను సమీకరించి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.



**రామాలయంలో ప్రత్యేక పూజలు:**టౌన్‌షిప్ పర్యటనకు ముందు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాదారం రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మాజీ ఎంపీపీ ప్రణయ్, మాజీ జడ్పీటీసీ సురేష్, బీఆర్ఎస్ నాయకులు గట్టు సంతోష్, ఎలుక రామ్ చందర్, గోమాస తిరుపతి, మొగిలి శంకర్, బోడ సతీష్, క్రాంతి, డాక్టర్ రాజేందర్, ఎములకుర్తి సుభాష్, శశి పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకురాళ్లు రమాదేవి, చంద్రకళ, రాజమణి, గుండేటి లక్ష్మి, సౌమ్య, కోల జ్యోతి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీ భూములు అమ్ముకోవడానికా కాపాడటానికా

## అక్రమ పోడుపై అధికారుల మౌనం ఎందుకు? డోజర్ ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేయాలి



మహా ముత్తారం అక్టోబర్ 11 (జనం సాక్షి) అటవీ సంపదను కాపాడాల్సిన అధికారులే అక్రమాలను అడ్డుకోలేకపోతే అడవులను రక్షించేదెవరు? అజాంనగర్, దూదేకులపల్లి, పెగడపల్లి అటవీ పరిధిలో అక్రమ పోడు, అటవీ భూముల ఆక్రమణలపై వస్తున్న ఆరోపణలపై అటవీ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ మౌర్య డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వన్యప్రాణుల వేటకు విద్యుత్ తీగలు అమర్చడం, వాటి కారణంగా మనుషుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నట్లు వస్తున్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అడవులు నాశనమవుతున్నా, అక్రమ పోడు సాగుతున్నా అధికారులు నిద్రపోతున్నారా? ప్రజల ప్రాణాలు పోయాకే స్పందిస్తారా? అంటూ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. **జేఏసీ ప్రధాన డిమాండ్లు** అజాంనగర్, దూదేకులపల్లి, పెగడపల్లి అటవీ పరిధిలో ఉన్న ఆరోపణలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి, జె ఎస్ సి ప్రధాన డిమాండ్ చేశారు.అక్రమంగా అటవీ భూములను దున్నుతున్నట్లు తేలిన చోట్ల బ్లేడ్ ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేయాలి.వన్యప్రాణుల వేటకు విద్యుత్ తీగలు అమర్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యుత్ తీగల కారణంగా వ్యక్తి మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలి.అక్రమాలను అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.అటవీ భూములు ఎవరి సొత్తు కాదు. అవి ప్రజల సహజ సంపద! అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు బాధ్యతల నుంచి తప్పించుకోలేరు. వెంటనే చర్యలు తీసుకోకపోతే అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనను ఉధృతం చేస్తామని పీక కిరణ్ మౌర్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ అజ్మీర పూల్ సింగ్ నాయక్, కో కన్వీనర్ రామగిరి రాజు, మహా ముత్తారం మండల జేఏసీ కన్వీనర్ లింగమళ్ళ సడవలిరావ్,మండల చైర్మన్ ముక్కెర వెంకటస్వామి పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారి కృప కటాక్షాలు

## గ్రామ ప్రజలుకి కలిగి ఆనందం ఉండాలి: బిల్లా యాదగిరి



**వేలేరు:అక్టోబరు: 11(జనం సాక్షి)** వేలేరు మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడుతూ దుర్గమ్మ దీవెనలు ప్రతి ఇంట ఆనందాన్ని నింపాలని అమ్మవారి ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు ,సుఖ సంతోషాలు కలగాలని, ప్రజలందరికీ అమ్మవారి కృప కటాక్షాలు కలగాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, భరత్, కిరణ్, మహేష్, వేద పండితులు, మరియు అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు అన్ని రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ప్రసారం

## మండల అధికారులు, స్పెషల్ అధికారులు తప్పక హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 11 (జనం సాక్షి)** :ఎల్ నినో అలాగే వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాల మీద రేపు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం 12 గంటల నుండి మాట్లాడనున్నారు ఈ సందర్భంగా నేడు అనగా సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలోని అన్ని రైతువేదికలలో ప్రసారం కానున్న ఈ వీడియో కాన్ఫరెన్స్ కి మండల అధికారులు ,వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ అధికారులు హాజరు కావాల్సి ఉన్నందున గ్రీవెన్స్ కార్యక్రమం 12 గంటల వరకే జరుగుతుందని. ఈ విషయాన్ని ప్రజలు గమనించవలసిందిగా కలెక్టర్ కోరారు

# రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేయాలి

## ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 11( జనం సాక్షి ):** మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన యాసంగి మొక్కజొన్న ట్రాన్స్ పోర్ట్, బార్ధన్ డబ్బులు రైతుల అకౌంట్లలో జమ చేయాలని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక సహకార సంఘాలు సొసైటీల ద్వారా మార్క్ ఫైడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల నుంచి మొక్కజొన్నలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సకాలంలో ట్రాన్స్ పోర్ట్, బార్ధాన్‌కు సంబంధించిన డబ్బులు ఇప్పటివరకు రైతులకు అందించలేదన్నారు. రైతులే బార్ధాన్, ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు భరించుకోవాలని మీ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో రైతు ట్రాన్స్ పోర్ట్, బార్ధాన్ కి రూ. 10 వేల నుండి రూ.15 వేల వరకు ఖర్చు పెట్టుకోవడం జరిగిందన్నారు.గత ఐదు నెలలు గడిచిన ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టారని అలాంటి రైతుల పట్ల ప్రభుత్వం ,అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ట్రాన్స్ పోర్ట్, బార్ధాన్ డబ్బులు రైతు ఖాతాల్లో వెంటనే జమ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం



నల్లబెల్లి **అక్టోబర్ 11( జనం సాక్షి )::** మండలంలోని పంతులుపల్లె గ్రామానికి చెందిన చెంచు రాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు లెగసీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్థిక సాయం అందించినట్లు అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. చెంచు రాజు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# వంట కార్మికులను రోడ్డున పడేసే సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలి

- ఈ నెల 28న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



**వాజేడు, అక్టోబర్ 11 ( జనం సాక్షి)** మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మహిళా వంట కార్మికులను రోడ్డున పడేసే సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వాజేడు, వెంకటాపురం మండలాల సంయుక్త సమావేశాన్ని ఆదివారం జగన్నాధపురం జంక్షన్‌లో నిర్వహించారు. ఆయా మండలాల అధ్యక్షులు అల్లి అమృత, కుదుముల సమ్మక్క అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపాల రవీందర్ మాట్లాడుతూ, గత 24 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులు తమ సొంత డబ్బులను ఖర్చు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి వంటలు చేస్తున్నప్పటికీ, నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వంట కార్మికుల వేతనాలను పెంచకపోయినా, వారిని ఉపాధికి దూరం చేసే చర్యలకు పాల్పడలేదని పేర్కొన్నారు. అయితే ఎన్నికల సమయంలో వంట కార్మికులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని అమలు చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 54,200 మంది వంట కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

**సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలి**

అల్పాహారం పథకం పేరుతో సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ప్రవేశపెట్టి, హరే కృష్ణ వంటి సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల వంట కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, విద్యార్థులకు నాణ్యమైనష ఆహారం అందించే విషయంలోనూ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అల్పాహారం తయారీ, పంపిణీ బాధ్యతలను కూడా ప్రస్తుతం పనిచేస్తున్న వంట కార్మికులకే అప్పగించాలని కోరారు. ఈ విషయంలో మంత్రి సీతక్క జోక్యం చేసుకుని వంట కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**తొమ్మిది నెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

2023--2024 విద్యా సంవత్సరానికి సంబంధించి అల్పాహార పథకం కింద తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయకపోవడంతో వంట కార్మికులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని తెలిపారు. పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేసి, కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వంట బిల్లులు, వేతనాలను ప్రతి నెలా అదే నెలలో చెల్లించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం వంట కార్మికులకు నెలకు రూ.10,000 వేతనం చెల్లించాలని, కార్మికులను తొలగించకుండా భరోసా కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. వంటకు అవసరమైన సరుకులు, గ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, సంవత్సరంలోని 12 నెలలకూ వేతనాలు చెల్లించాలని కోరారు. ముఖ్యంగా సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని పూర్తిగా విరమించుకుని, అల్పాహార పథకాన్ని కూడా వంట కార్మికుల ద్వారానే నిర్వహించాలని స్పష్టం చేశారు. వంట కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 28న నిర్వహించే ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పోరెడ్డి ప్రమీల, టేకుల సంతోష్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు, వంట కార్మికులు పోడెం సమ్మక్క, నాగమణి, బొల్లె నర్సమ్మ, లక్ష్మీకాంత, దేవమ్మ, లక్ష్మీనర్సమ్మ, వెంకటలక్ష్మి, సత్యవతి, వెంకటమ్మ, పార్వతి, పెంటమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బక్కి సంజీవ మృతికి సంతాపం తెలిపిన పర్వతగిరి ప్యాక్స్ చైర్మన్ మరియు సర్పంచ్



**పర్వతగిరి అక్టోబర్ 11 ( జనం సాక్షి)** పర్వతగిరి మండల కేంద్రంలో నిన్న సాయంత్రం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన బక్కి సంజీవ గారి పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి, మనోధైర్యం కల్పించి, ఆర్థిక సహాయం అందించిన పర్వతగిరి ప్యాక్స్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు మరియు సర్పంచ్ చీదురు శంకర్.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత రమేష్, టౌన్ అధ్యక్షులు నరెడ్ల సంతోష్, మాజీ టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, పాక్స్ డైరెక్టర్ నరెడ్ల సూరయ్య, మాజీ టౌన్ ఉపాధ్యక్షులు చనమాల నరసయ్య, వార్డు సభ్యులు పుల్లూరి రజినీకాంత్, వర్థినేని సతీష్ రావు, చింతపట్ల అజయ్ రావు, జంగ గంగాధర్ యాదవ్,చిధురు తిరుపతి, నూనే మణికుమార్ మరియు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ఆహ్వానం



**పర్వతగిరి అక్టోబర్ 11 (జనం సాక్షి)** పర్వతగిరి మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకుని, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి శ్రీ వేణుగోపాలస్వామి యూత్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ శ్రీదేవి దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# చిరుతపల్లి గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ అట పాట ప్రారంభం




**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 11(జనం సాక్షి ):-** తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజైన నేడు ఎంగిలి పూల బతుకమ్మ తో ఉత్సవాలు మొదలయ్యాయి. మహాలయ అమావాస్య రోజున జరుపుకునే ఎంగిలి పూల పూల బతుకమ్మతో

## ఆడపడుచుల ఆటపాటలతో కళకళలాడిన గ్రామాలు

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగకు శ్రీకారం చుడతారు. గ్రామాల్లో మహిళలు, యువతులు ఉదయాన్నే లేచి అడవులకు వెళ్లి రంగురంగుల పూలను సేకరించి, బతుకమ్మను అందంగా పేర్చారు. సాయంత్రం గ్రామ కూడళ్లలో, దేవాలయాల వద్ద ఆడపడుచులు ఒకచోట చేరి బతుకమ్మ చుట్టూ వలయంగా తిరుగుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. “ఎంగిలి పూల బతుకమ్మా..” అంటూ పాడిన పాటలతో గ్రామాలన్నీ మార్మోగాయి. పురాణాల ప్రకారం, బతుకమ్మను మొదటిసారిగా ఎంగిలి పూలతోనే పూజించారని, అందుకే మొదటి రోజును ఎంగిలి పూల బతుకమ్మగా పిలుస్తారని పెద్దలు చెబుతున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ఒక్కో రకమైన బతుకమ్మను పేర్చి, చివరి రోజు సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగుస్తాయి. ప్రభుత్వం కూడా బతుకమ్మ పండుగను అధికారిక పండుగగా ప్రకటించడంతో, అన్ని గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, అక్టోబర్ 11 ( జనం సాక్షి):** మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న పరామర్శించారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్ తండ్రి మాదారపు వెంకటయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు.మృతి చెందిన విషయం తెలుసుకొని మాదారపు వెంకటయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం మాజీ జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించి మాదారపు శ్రీనివాస్ తో ఫోన్‌లో మాట్లాడించి పరామర్శించారు. ఆయన వెంట అమీనాబాద్ మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి, స్థానిక సర్పంచ్ మేడబోయిన రజిత కుమార్, మాజీ ఎంపిటిసి పరకాల లక్ష్మి రాజన్న, గ్రామ అధ్యక్షులు వన్నాల మోహన్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు విష్ణు, గ్రామ కార్యదర్శి అనుముల అశోక్, వార్డు సభ్యులు పులి కవిత రమేష్, కరకాల అఖిల్, మాదారపు బాబు, యూత్ నాయకులు రామ్ పటేల్, కందిగడ్డ మాజీ సర్పంచ్ గుగులోతు స్వామి నాయక్, కృష్ణ, మోహన్, ప్రభాకర్, వెంకన్న, పాల్గొన్నారు.

# బక్కి సంజీవ గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పర్వతగిరి అక్టోబర్ 11 (జనం సాక్షి)** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బక్కి సంజీవ నిన్న గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి తన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో మాజీ మంత్రితో మండల గ్రామ



నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

### ఉప్పరపల్లిలో చోటుచేసుకున్న సంఘటన



**చెన్నారావుపేట, అక్టోబర్ 11 ( జనం సాక్షి):** తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన దంసాని సాంబరెడ్డి  (85) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి భార్య ప్రమీల, కూతుళ్లు సరోజన, సుజాత, సుమలతలు ఉన్నారు. మృతుడికి కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు సరోజన తలకొరివి పెట్టిన సంఘటన పలువురిని కలిచి వేసింది. ఈ సంఘటనను చూసిన గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు.

# మండల కేంద్రంలో పశువైద్యశాల పరిస్థితి దయనీయం

- శిథిలావస్థలో భవనం.. పట్టించుకోని అధికారులు
- కనీసం సూచిక బోర్డు కూడా లేని వైనం

**దస్తూరాబాద్, అక్టోబర్ 11 (జనంసాక్షి)** మండల కేంద్రంలో పశువుల వైద్యం అందించాల్సిన పశువైద్యశాల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. భవనం చుట్టూ పాత సామగ్రి, ఇనుప పరికరాలు నిరుపయోగంగా పడి ఉండటంతో పరిసరాలు అస్తవ్యస్తంగా కనిపిస్తున్నాయి. పశువులకు అత్యవసర వైద్యం అందించాల్సిన కేంద్రం ఇలా నిర్లక్ష్యానికి గురికావడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుపోషణపై ఆధారపడే రైతులకు పశువైద్యశాల ఎంతో కీలకమైనప్పటికీ, కనీస వసతులు, పరిశుభ్రత విషయంలో అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. నిరుపయోగంగా ఉన్న సామగ్రిని తొలగించి, భవనానికి మరమ్మతులు చేపట్టి పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**మండల కేంద్రంలో పశువైద్యశాల ఇలాగే ఉంటుందా?**

మండల కేంద్రంలో పశువులకు వైద్యం అందించాల్సిన పశువైద్యశాల పరిస్థితి చూస్తే పశుపోషకులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది. పశువుల ఆరోగ్య సంరక్షణకు కీలకమైన ఈ కేంద్రం ఇలా ఉండడం వల్ల అస్తవ్యస్తంగా దర్శనమిస్తోంది. పశువులకు అత్యవసర సమయంలో వైద్యం అందించాల్సిన కేంద్రంలోనే పరిశుభ్రత,



నిర్వహణపై నిర్లక్ష్యం కనిపిస్తుండటంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాల పరిస్థితిని అధికారులు పరిశీలించి, నిరుపయోగ సామగ్రిని తొలగించి, పరిసరాలను శుభ్రపరిచి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని. అలాగే పశు వైద్యాధికారి కూడా మండల కేంద్రంలో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలోనే భవనం ఇలా ఉంటే గ్రామాలలో ఉండే భవనాల పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు?. ఇప్పటికైనా అదికారులు స్పందించి శాశ్వతంగా భవనం నిర్మించే విదంగా చర్యలు చేపట్టాలని పశుపోశకులు కోరుతున్నారు.

# భూపాలపల్లి జిల్లాకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గారి రాక



**మహా ముత్తారం అక్టోబర్ 11 (జనం సాక్షి)** భూపాలపల్లి జిల్లా లో జాతీయ ఎస్ టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఎస్టీల సమస్యలు, స్థితిగతులపై మంగళవారం రోజున జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ ఆదివారం తెలిపారు. జిల్లా ప్రజల సమస్యలను స్వయంగా విని వాటి తక్షణ పరిష్కారానికి కృషి చేయనున్నారని ఈ అవకాశాన్ని గిరిజన ప్రజలు వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. భూ సమస్య కానీ, పోలీసుల సమస్య కానీ, మీ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్న సమస్య కానీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు సంబంధించిన కేసుల విషయంలో సుదీర్ఘంగా చర్చ నిర్వహిస్తున్నట్లు ఈ చర్చలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నట్లు వివరించారు. భూపాల్ పల్లి తో పాటు కాటారం మండలం, మల్హర్ మండలంలో పర్యటన ఉంటుందని  తెలిపారు. గిరిజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని అజ్మీర పూల్ సింగ్ నాయక్ ఆదివారం అన్ని గ్రామాల ప్రజలకు తెలిసే విధంగా కోరారు.

# శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**మహదేవపూర్, అక్టోబర్ 11 (జనంసాక్షి):** మహదేవపూర్ మండల కేంద్రంలోని దుబ్బగూడెంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అర్చకులు శ్రీరామూర్తి అధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజాలు నిర్వహించారు.

**విగ్రహం విరాళంగా అందించిన దాతలు**

శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి విగ్రహాన్ని విరాళంగా కామిడిప్రమీల -వేంకటరెడ్డి దంపతులు. అందజేశారు.  భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని వివిధ అలంకారాల్లో దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు గుడాల శ్రీనివాస్  ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఆధ్యాత్మిక భావనతో పాటు సేవాభావాన్ని చాటిచెప్పేలా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# శాత్రాజ్ పల్లిలో అక్రమంగా ఇండ్లు కూల్చివేత దారుణం

- బాధితులకు న్యాయం చేస్తా
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్ల నారాయణరెడ్డి



**మల్హర్, అక్టోబర్ 11( జనం సాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లిలో తాడిచర్ల కోల్ బ్లాక్ - 2 పరిధిలోని గ్రామంలోని ఇండ్లను అక్రమంగా నిన్న రాత్రి 200 మంది పోలీస్ పహారతో గ్రామస్తులందరిని ఎక్కడికక్కడ నిర్బంధించి, 10 జేసీబీలతో జిల్లా పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, అగ్నిమాపాక శాఖల సామూహికంగా కూల్చి వేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు బండా శ్రీకాంత్, మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నిషన్, శ్రీనివాస్ మరియు మండల శాఖ నాయకులతో కలిసి ఇండ్లు కోల్పోయిన బాధితులకు భరోసాగా, వారిని కలిసి వారి సమస్యను ప్రభుత్వం మెడలు వంచి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు..

# పూలక్క  ఆశయ సాధనకు పోరాడుదాం

### ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి సంధ్య




**నర్సంపేట అక్టోబర్ 11 ( జనం సాక్షి)** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ జిల్లా కమిటీ సభ్యురాలు ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిలువేరు పూలక్క అకాల మరణం మహిళా  ఉద్యమానికే కాక వరంగల్ జిల్లా విప్లవ ఉద్యమానికి తీరని నష్టమని ప్రగతిశీల  మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి సంధ్య అన్నారు.  కామ్రేడ్  పూలక్క సంతాప సభ నర్సంపేట పట్టణంలోని  ఆమె స్వగృహం నందు  న్యూ డెమోక్రసీ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సంధ్య  మాట్లాడుతూ పితృ స్వామిక సమాజంలో మహిళలపై జరుగుతున్న  అత్యాచారాలకు అణచివేతలకు మరియు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల మహిళా సంఘం పనిచేస్తుందని  ఈ సంఘంలో కామ్రేడ్ పూలక్క గత నాలుగు సంవత్సరాలుగా  పనిచేయడం చేసిందని అదే క్రమంలో జిల్లాలోని  మహిళా సమస్యలపై రైతు కూలీల కార్మికుల సమస్యలపై కూడా ఆమె పని చేసిందని అన్నారు.డెంగ్యూ జ్వరం వలన  కామ్రేడ్  పూలక్క మరణించిందని ఆమె కోరుకున్న ఆశయ సాధన కోసం  మనమంతా  పనిచేయాలని సభకు  హాజరైన ప్రజలను ఆమె కోరారు.  ఈ సభలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి  ఎం శ్రీనివాస్  ఐఎఫ్టియు  జాతీయ నాయకులు ఆరెల్లి కృష్ణ  మానవ  హక్కుల వేదిక  జిల్లా  నాయకులు బండి కోటేశ్వరరావు ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు  జక్కుల తిరుపతి రాచర్ల బాలరాజు ఉపాధ్యక్షులు గట్టి కృష్ణ బొమ్మిడి సాంబయ్య పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి  మహిళా సంఘం నాయకురాలు స్వరూప శైలజ సంధ్య సౌందర్య  లక్ష్మక్క పి డి ఎస్ యు  జిల్లా  ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ లవ కుమార్ బండి కుమార్ బండి కుమార్ స్వామి బి బీమ గాని మల్లయ్య బరిగల కుమారస్వామి గొర్రె ప్రదీప్ లతోపాటు జిల్లాలోని పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొబ్బరికాయల విక్రయ హక్కులకై  బహిరంగ వేలం పాట



**దిలావర్పూర్, అక్టోబర్ 11, (జనం సాక్షి):** మండలంలోని సాంగ్వి గ్రామంలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గంగా పోచమ్మ (గంగా నీళ్ల) జాతరను పురస్కరించుకుని కొబ్బరికాయల విక్రయ హక్కుల కేటాయింపునకు నేడు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యాపారులు నేడు ఉదయం 11 గంటలకు నిర్ణీత స్థలానికి చేరుకుని వేలంలో పాల్గొనాలని సూచించారు. బహిరంగ వేలంలో అత్యధిక ధర కోట్ చేసిన వారికి నిబంధనల మేరకు కొబ్బరికాయల విక్రయ హక్కులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. జాతర నిర్వహణలో భాగంగా చేపడుతున్న ఈ వేలం ప్రక్రియలో ఆసక్తి గలవారు సకాలంలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# సిఈసి జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి

## జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి




**కేసముద్రం అక్టోబర్11 (జనం సాక్షి):** సిఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం రోజ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్(డ్రైవర్) సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే తొలిగించాలని నిరసన చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వెలబడుతున్న అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలతో ఓటర్ల తొలగింపుకు పాల్పడుతు అధికార పక్షానికి వంతపాడుతున్న జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే పదవి నుంచి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. ఎన్నికల జాబితా సవరణ సర్ ప్రక్రియకు సంబంధించిన కొన్ని నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్ల మధ్య అభిప్రాయ బేధాలు ఉన్నట్లు వచ్చిన నివేదికలు ఎన్నికల సంఘం నిర్ణయ ప్రక్రియపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఏకపక్ష నిర్ణయం తీసుకొని అధికార పార్టీ చెప్పినట్లు దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించడం అత్యంత దారుణం అన్నారు.ఓటర్ల పేర్లను చేర్చడం తొలగించడం వంటి అంశాలు నేరుగా ప్రజల ఓటు హక్కుతో ముడిపడిందని ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిస్పక్షంగా ఉండాలని కోరారు.సర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించి ఉంటే వాటిని వెంటనే పరిశీలించి పునరుద్ధరించాలని డిమాండ్ చేసినారు. ఎన్నికల సంఘం స్వాతంత్ర ,సమగ్రతపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండేలా చట్టపరమైన మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో వామపక్షాల ఆధ్వర్యంలో ఎన్నికల కమిషనర్ అవకతవకలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న సిఈసి జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలపై లాఠీఛార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు చైతన్య వంతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమారపు ఎల్లయ్య, దాసరి పవన్, శివరాత్రి మల్లేష్, లోడియా పర్శ, బానోతు స్వామి, భానోతు నరేష్, జల్లి శ్రీను, అంగోత్ కృష్ణ, బానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే హెచ్ 143 టేకుమట్ల మండల అధ్యక్ష

## ప్రధాన కార్యదర్శులుగా మారేపల్లి రాజ కొమురయ్య గోల్లెపెల్లి పల్లి సంతోష్





**టేకుమట్ల అక్టోబర్ 11 :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్143 టేకుమట్ల మండల అధ్యక్షులుగా అంకుషాపూర్ గ్రామానికి చెందిన మారేపల్లి రాజ కొమురయ్య ( సూర్య దినపత్రిక ) ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆదివారం రేగొండ మండలంలోని కొడవటంచ లో జిల్లా కన్వీనర్ మంతెన సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి ఆర్ లెనిన్ రాష్ట్ర కార్యదర్శి తడక రాజు నారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాగా ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి సంతోష్ గౌడ్( ప్రజా జ్యోతి) కోశాధికారిగా కస్నూరి రమేష్ ( దిశ ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రాజ కొమురయ్య మాట్లాడుతూ... సంఘం బలోపే తానికి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు డివిజన్ సాయి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వైభవంగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు.**

**బాల త్రిపురసుందరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 21వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రధాన అర్చకులు దెబ్బట శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ, కుంకుమ పూజ, లలిత సహస్రనామ పారాయణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలి రోజు అమ్మవారు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తి పారవశ్యం నెలకొంది. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పరిసర గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# 14న సింగరేణి కార్మిక గర్జనను

# విజయవంతం చేయాలి: టీబీజీకేఎస్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 14న గోదావరిఖనిలో జరిగే సింగరేణి కార్మిక గర్జనను విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ నేతలు రామ్మూర్తి, పర్లపల్లి రవి పిలుపునిచ్చారు. భూపాలపల్లిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ.. గర్జనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ బోర్డు నిర్వహించకుండా, ఇన్వాలిడేషన్‌ను 5-10శాతంకి తగ్గించి వారసులకు ఉద్యోగాలు రాకుండా చేస్తోందని, లాభాల వాటా ప్రకటనలో యాజమాన్యం కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నల్లబెల్లి సదానందం, జాయింట్ సెక్రెటరీ రత్నం అవినాష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండికుమార్, బ్రాంచ్ సెక్రెటరీ భాషనపల్లి కుమార్, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ సలాకుల వెంకటరాజం, అధికార ప్రతినిధి సుంకరి గోవర్ధన్, నాయకులు కిరణ్, రమేష్, మూర్తి, సరోత్తం రెడ్డి, గాండ్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# మానవీయత చాటిన ఎమ్మెల్యే మృతుల కుటుంబాలకు ఓదార్పు, బాధితురాలికి పరామర్శ



**దేవరుప్పుల, అక్టోబర్ 11 (జనం సాక్షి)** ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదివారం దేవరుప్పుల మండలంలో విస్తృతంగా పర్యటించి మృతుల కుటుంబాలను, రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పెద్దమడూరులో గానుపాక నర్సయ్య తండ్రి గానుపాక కొండయ్య, గానుపాక రవి తల్లి గానుపాక ఐలమ్మ మృతికి సంతాపం తెలిపారు. కొలుకొండలో ఏఎంసీ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ తల్లి నల్ల లచ్చమ్మ, గొల్లపెల్లిలో తీగల సోమయ్య తల్లి తీగల మల్లమ్మ మృతికి సానుభూతి వ్యక్తం చేశారు. కడవెండిలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎర్రం రెడ్డి ఇంద్రసేనారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే దేవరుప్పులలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉప్పల సాయి ప్రకాష్ తల్లి ఉప్పల యశోదను, రోడ్డు ప్రమాదం అనంతరం శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో పరామర్శించారు . ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెరా అనిల్ కుమార్, జిల్లా నాయకులు తోటకూరి పాండుకృష్ణ, ఎస్సీ, ఎస్టీ,బిసి,కిసాన్ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,గోపు సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, వార్డు సభ్యుడు తోటకూరి రమేష్, మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు, పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే మండలాధ్యక్షుడిగా చింతల మహేందర్



**చిట్యాల, అక్టోబర్ 11(జనం సాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (హెచ్-143) మండల కమిటీ అధ్యక్షుడిగా చింతల మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రేగొండ మండలంలోని కోడవటంచలో నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా కోడెల సదానందం, కోశాధికారిగా సామల ధనంజేయ ఎన్నికయ్యారు. సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడుక రాజునారాయణ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు చిట్యాల ప్రెస్‌క్లబ్ నిర్వాహక కమిటీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి, హక్కుల సాధనకు పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ మంతెన సమ్మయ్య, డివిజనల్ అధ్యక్షుడు నిమ్మల సారయ్య, ప్రధానకార్యదర్శి ప్రశాంత్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కటుకూరి మొగిలి, గజనాల మహేందర్, సంఘం బాధ్యులు బుర్ర చక్రపాణి, ఆకుల హరీష్ చింతకింది శ్రీనివాస్, గుర్రం శంకర్ పాల్గొన్నారు.

# టీచర్స్ కాలనీలో బతుకమ్మ సంబరాలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 11 (జనం సాక్షి)** గ్రేటర్ వరంగల్‌లోని 43 వ మూడవ డివిజన్‌లోని టీచర్స్ కాలనీలో కాలనీ అభివృద్ధి కమిటీ అద్వార్యామ్లో అమ్మవారి నవరాత్రులు లాలో భాగాంగ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున చుట్టు పక్కల మహిళలు విచ్చేసి బతుకమ్మ ఆడినారు. ఈ ప్రోగ్రామ్‌లో మహిళలు స్వాతి, అనిత, ఆలివేలు మాంగా, లావణ్య ,కవిత, వెంకటలక్ష్మి, ఉమాదేవి, శ్రీవిద్య, పావని, కళ్యాణి, ఉష, రమాదేవి, స్రవంతి,మీనా,సుమలత, వెంకటలక్ష్మి, స్వప్న, రాధిక,తాడితర మహిళాలలు పల్గున్నారు మరియు 43 వ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాడుగుల రాజ్ కుమార్ , కాలనీ అధ్యక్షుడు దూలం అనిల్ కుమార్ , కోశాధికారి నూర అశోక్ , సలహాదారులు రెడ్డి మళ్ల మల్లేశం, కొమురయ్య, ప్రభాకర్ , మల్లికార్జున్ ,బుచ్చయ్య, కార్తీక్, రామకృష్ణ, రాజ్ గోపాల్, శ్రీనివాస్ ,రంజిత్ ,ఓం ప్రసాద్ వీరాచారి, అశోక్, కొంతం రాజు, లక్ష్మణ్ వీరన్న, వేణుగోపాల్, రమేష్, దేవన్న, సతీష్, రాకేష్, పాల్గున్నరు.

# గ్రామాల్లో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారు

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 11 ( జనం సాక్షి ):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత అమ్మవారు గ్రామాలలో కొలువుదీరారు. శరన్నవరాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం చెన్నారావుపేట, కట్టయ్యపల్లె, అక్కల్ చెడ, ఎల్లాయగూడెం, లింగాపురం, ఉప్పరపల్లి, కోనాపురం, అమీనాబాద్, ఖాదర్ పేట, జల్లి తదితర గ్రామాలలో దుర్గామాత అమ్మవారిని ప్రత్యేక పూజలు నడుమ ప్రతిష్ఠించారు. బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారినిద ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గామాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రి, ఎల్లాయగూడెంలో విగ్రహ దాత పరికిపండ్ల సాయి ప్రియ చంద్రశేఖర్, పట్టు వస్త్రాల దాత ప్రియాంక రజనీకాంత్, కాగితోజు స్రవంతి ఉపేందర్, మంచోజు మనోజ్ కుమార్, భవానీలు, తదితరులు పాల్గొన్నారు.

# గందే సత్యానందం గారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, అక్టోబర్ 11, (జనంసాక్షి):** పరకాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కుంకుమేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు తండ్రి గందే సత్యానందం కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. సత్యానందం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుల కోసం విశ్రాంతి భవనం



**నెరడిగొండ అక్టోబర్11(జనంసాక్షి):** ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు విశ్రాంతి భవనం ఎంతో ఉపయోగకరమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం రోజున విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన విశ్రాంతి భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి,వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వీలైన సమయంలో విద్యార్థుల మెరుగు కొరకు సూచనలు చేస్తూ ఉండాలని,ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయత, స్నేహభావం కొనసాగేందుకు ఇలాంటి విశ్రాంతి భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ సీనియర్ నాయకులు రిటైర్మెంట్ ఉద్యోగ ఉపాధ్యాయులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పకు పూర్వ వైభవం భక్తులకు మెరుగైన సౌకర్యాలు

- ఈవో భాస్కర్ సేవలు అభినందనీయం
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**వెంకటాపూర్(రామప్ప), అక్టోబర్11(జనం సాక్షి):-** భక్తి భావంతో పాటు అరుదైన సేవా దృక్పథం కలిగిన అధికారి రామప్ప ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ అని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కొనియాడారు. ఆదివారం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడమైన పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వందల ఏళ్ల నాటి రామప్ప ఆలయ ప్రధాన సోమసూత్ర ద్వార సమస్యను భారత పురావస్తు శాఖతో సమన్వయం చేసుకుని కేవలం ఐదు నెలల్లో పరిష్కరించడం మామూలు విషయం కాదన్నారు. దాతల సహకారంతో భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనులు ఎంతో అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, అలసత్వం లేని పనితీరు, వృత్తి పట్ల అంకితభావం భాస్కర్ గారి ప్రత్యేకత అని,ఇదే స్ఫూర్తితో రామప్ప ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఉన్నత అధికారిగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొమురవెల్లి రమేష్, రెడ్ క్రాస్ కోశాధికారి శిరుప సతీష్, రైస్ మిల్లర్స్ సంఘ కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు అక్కల రఘు ఉత్తమ్, ములుగు ఆవోపా అధ్యక్షులు కొండ్లె కృష్ణమూర్తి, వ్యాపారవేత్తలు అక్కినపల్లి ప్రభాకర్, ఇమ్మడి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం

## గ్రామ సర్పంచ్ కొండగొర్ల బాబు



**మహా ముత్తారం అక్టోబర్ 11 (జనం సాక్షి)** మండల కేంద్రం పరిధిలో పేదలకు గృహ నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ప్రజా పాలన ప్రభుత్వం మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు, ఆదివారం మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలో పొలంపల్లి గ్రామానికి చెందిన రాంనేని వెంకట్ రాజాం,తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి గృహనిర్మాణ ముగ్గ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు కాటారం డివిజన్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గొర్ల బాబు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించి, గృహ నిర్మాణం విజయవంతం చేయాలని వారు తెలిపారు. వారితోపాటు, ఉప సర్పంచ్ రాంనేని పూజిత,కృష్ణం రాజు సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్,గ్రామ యూత్ అధ్యక్షులు, మాడెం ప్రసాద్,,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం అక్కంపేట గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాయరాకుల సాయిలు



**ఆత్మకూర్, అక్టోబర్ 11 (జనం సాక్షి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎండి బాబు మియా మండల ప్రధాన కార్యదర్శి దొంకదువ్వ రాజయ్య,మాజీ ఎంపీపీ గోకు మల్లికార్జున్ ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇప్పటి సీఎం అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులను అన్ని విధాల ఆదుకోవాలని కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోతే కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఏ పిలుపు ఇచ్చిన ఉద్యమకారులందరూ ఏకతాటిపై నిలబడాలని కోరినారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాయరాకుల సాయిలు, ఉపాధ్యక్షులుగా కూస పాపయ్య, గుండెబోయిన నరసింహ స్వామిగౌడ్, సామల అశోక్, నాగన బోయిన మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ముద్దం లింగమూర్తి, కార్యదర్శులుగా ఎరుకల యాదగిరి, గోపూమల్లేష్, కడుదుల మల్లయ్య, గోపు చిన్నరాజు, ముసుకు మహేందర్, పోలేపాక సమ్మయ్య బొడ్డు నరసయ్య, మాదాసి సామెల్, ఏసోబు రఫీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ చందా మండలంలో ఘనంగా అమ్మవారి ఆగమనం

- భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాల ఊరేగింపు.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- రాచాపూర్‌లో మూడు అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠాపన ప్రత్యేక ఆకర్షణ



**లక్ష్మణ చందా, అక్టోబర్ 11, (జనం సాక్షి):** లక్ష్మణ చందా మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మవారి ఆగమనం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామాల్లో భక్తి పారవశ్యం వెల్లివిరియగా, మహిళా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి విగ్రహాలను మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆయా ఆలయాల్లో ప్రతిష్ఠాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాల ఆగమనంతో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, భక్తుల సమక్షంలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి హారతులు సమర్పించారు. అనంతరం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి విగ్రహాలను ఆలయాల్లో ప్రతిష్ఠించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు ఆసక్తి చూపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తుల సందడి కనిపించింది. ఆయా ఆలయాల సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములయ్యారు.

**రాచాపూర్‌లో మూడు అమ్మవారి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణ**

లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ గ్రామంలో ఈ సంవత్సరం ఏకంగా మూడు అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు కావడం విశేషంగా నిలిచింది. మూడు అమ్మవారి విగ్రహాలను గ్రామంలో ఘనంగా ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆగమనాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. రాచాపూర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు మహిళా భక్తులు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా పాల్గొనడంతో కార్యక్రమాలు సందడిగా సాగాయి. అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మొత్తంగా లక్ష్మణ చందా మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మవారి ఆగమనం, విగ్రహాల ఊరేగింపు, ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. అమ్మవారి కృపతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

# ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### బాలాలయంలో చండీ హోమం అమ్మవారికి విశేష పూజలు



**కాళేశ్వరం , అక్టోబర్ 11 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ఆది ముక్తీశ్వర స్వామి వారి బాలాలయంలో ఆదివారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా బాలాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 19వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10.30 గంటలకు చండీ హోమం నిర్వహించనున్నారు. నవరాత్రుల సందర్భంగా ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ,అర్చకుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా బాలాలయంలోని అమ్మవారి బింబానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ , కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ భక్తులు, గ్రామస్తులు నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాల నిర్వహణకు భక్తులు, గ్రామస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పూజల్లో ఈఓ మహేష్, చేర్మెన్ అవధాని మోహన్ శర్మ, ధర్మకర్తలు గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య,దేవుడా శ్యామ్ సుందర్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్,ఎస్సి సెల్ అధ్యక్షులు రాజబాబు, అర్చకులు, సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# మాదారంలో వైభవంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

### నూతన విద్యుత్ దీపాలను ప్రారంభించిన ముఖ్యఅతిథులు



**తాండూర్, అక్టోబర్ 11(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీక అయిన బతుకమ్మ పండగ సంబరాలు అత్యంత కోలాహలంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు "ఎంగిలిపూల బతుకమ్మ" వేడుకలను పురస్కరించుకుని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను (స్ట్రీట్ లైట్లను) ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, గ్రామ పాలకవర్గం మరియు స్థానిక ప్రజలతో కలిసి వారు నూతనంగా అమర్చిన విద్యుత్ లైట్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా, భక్తిశ్రద్ధలతో తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని కొనియాడారు. సంబరాలు జరుపుకునే ప్రాంతాల్లో మహిళలకు ఎలాంటి లోటుపాట్లు, చీకటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక విద్యుత్ లైట్ల ఏర్పాట్లు చేసినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొర్లపల్లి బానేష్, మీస లలిత, గుండేటి లక్ష్మి, సీపీఐ నాయకులు బయ్యా మొగిలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోరీగల రమేష్, మల్లేష్, సత్యనారాయణ, సతీష్, లక్ష్మణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అయూబ్



**వరంగల్ మండలం, అక్టోబర్ 11(జనం సాక్షి)** ఏఐసిసి మరియు టి.పి.సి.సి పిలుపుమేరకు ఆదివారం ఢిల్లీ బయలుదేరిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్. రెండు రోజులపాటు ఢిల్లీలో అత్యవసర సమావేశం కై ప్రత్యేక పిలుపుమేరకు వెళు _తున్నట్లు అయూబ్ తెలిపాడు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ మంత్రులు, శాసనసభ్యులు ,శాసనమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శిలు అందరినీ కేసి వేణుగోపాల్ అత్యవసరంగా పిలిచినట్లు తెలిపారు.

# వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

### ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య, వైస్‌చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి



**నిర్మల్ టౌన్, అక్టోబర్ 11,(జనంసాక్షి ):** పట్టణంలోని బంగల్పేట్ మహాలక్ష్మి ఆలయం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య, వైస్‌చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రతి ఏటా బంగాల్పేట్ మహాలక్ష్మి ఆలయం వద్ద దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనడంతోపాటు రావణ దహన కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. బంగాల్పేట్ యువజన సంఘం, మహాలక్ష్మి ఆలయ కమిటీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారీ ద్వారాలు, విద్యుద్దీపాల ఏర్పాటు సహా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ వెల్లడించారు. దుర్గామాత నిమజ్జనం సందర్భంగా మంగళపేట చెరువు కట్ట వద్ద కూడా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ, యువజన సంఘం సభ్యులతో కలిసి ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండం శ్రీనివాస్, లక్కాకుల హరీష్, శ్రీరామోజీ నరేష్, కూన శశాంక్, మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ల రాజు, వైస్‌చైర్మన్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టింకు, బంగాల్పేట్ యువజన సంఘం అధ్యక్షుడు విక్కీ, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోమట్లగూడెంలో వీబీజీ రామ్ జీ పనులపై సోషల్ ఆడిట్



**గంగారం అక్టోబర్ 11 (జనం సాక్షి)** గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై శుక్రవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ గుంట రామారావు అధ్యక్షతన, ఉప సర్పంచ్ రాధారపు కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి రవి సమక్షంలో జరిగింది. 2025 జూన్ నెల నుండి ఇప్పటి వరకు గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులు, కూలీలకు చెల్లించిన వేతనాలు, పనుల వివరాలను బీఆర్పీ లక్ష్మీ ప్రసన్న గ్రామసభలో ప్రజలకు వివరించారు. పనుల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా, అందరికీ పని దినాలు సరిగ్గా నమోదయ్యాయా అనే అంశాలపై ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీలు దివ్య, వర్షిత, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెలవుల్లో పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

## తల్లిదండ్రులకు లోకేశ్వరం ఎస్ఐ ప్రదీప్ సూచనలు

**నిర్మల్ లోకేశ్వరం: అక్టోబర్ 11,(జనంసాక్షి )** దసరా సెలవుల నేపథ్యంలో పిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని లోకేశ్వరం ఎస్ఐ ప్రదీప్ సూచించారు. సెలవుల్లో పిల్లలు ఆటపాటలతో ఆనందంగా గడిపే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.పిల్లలు చెరువులు, కుంటలు, బావులు, వాగుల వద్దకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈత రాని పిల్లలు నీటి ప్రాంతాలకు వెళ్లడం ప్రమాదకరమని, తల్లిదండ్రులు పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. అదేవిధంగా, పిల్లలు రోడ్లపై ఆటలు ఆడకుండా చూడాలని, ద్విచక్ర వాహనాలు నడపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెలవులను సంతోషంగా గడుపుతూ, భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ ప్రదీప్ పేర్కొన్నారు.

# తంగళ్ళపల్లి ప్రసన్నాంజనేయ ఆలయంలో ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు



**తాండూర్, అక్టోబర్ 11(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల పరిధిలోని తంగళ్ళపల్లి ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవి నవరాత్రుల మొదటి రోజైన ఈరోజు అమ్మవారు భక్తులకు బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు. మొదటి రోజు పూజా కార్యక్రమాలను సొప్పరి మల్లయ్య - లక్ష్మీ దంపతులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ పంతులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దేవి నవరాత్రుల పురస్కరించుకుని భవానీ మాల, ఇతర దైవ దీక్షలు (మాదాధారణ) ధరించిన భక్తులు, అమ్మవారి ఉపాసకులు ఈ పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో సంతరించుకున్నాయి.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 11 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో ఉన్నటువం టి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. అర్చకుడు జీడికంటి వరుణాచార్యుల ఆధ్వర్యంలో దుర్గ అమ్మవారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం, గణపతి పూజ, నవగ్రహ పూజ,అర్చన, హోమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు అమ్మవా రిని శ్రీ బాలా త్రిపురసుందరి అవతారంలో అలంక రణ చేయగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్య క్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదం తీసుకున్నారు. సాయంత్రం కుంకుమపూజ,అర్చన తదితర కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని మాల స్వాములు పండగ రాజేశ్వర్, పర్శ రాజు, పండుగ సత్తయ్య, పండుగ రవి, అక్కెనపల్లి రాములు, మారపాక నాగరాజు, అక్కెనపల్లి రాకేష్,శ్రీపతి రాజు,నారబోయిన కార్తీక్, చిలువేరు వర్షిత, మగ్గం ప్రవస్థి, భక్తులు మహిళలు అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మరి చెట్టు శివాలయం ఎదురువీధిలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఎంతో వైభవంగా ప్రారంభించిన వాస్తు జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ నర్సింగో జు బ్రహ్మాచార్యులు రాణి దంపతులు ఉదయం కలిశస్థాపన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివసాతి,సృజన్ కుమార్, కొలిపాక సతీష్, విగ్రహ దాత గన్ను సునీత శ్రీనివాస్ దంపతులు ,ఈశ్వర్ ప్రసాద్, సంకీర్త్, సుజాత, సుధాకర్, రవీందర్, అంబాటి కిషన్ రాజు, చారి,కృష్ణ, మామిడ్ల శ్రీనివాస్, వేణు, నవనీత్, మహేష్,సుమశ్రీ, స్వరూప,నితీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలను విద్య వైద్యానికి హబ్‌గా మారుస్తా

## విశ్వనాథ ఆలయం పునర్నిర్మాణం,నూతన ఆర్టీసీ బస్టాండ్ నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు







**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 11 జనం సాక్షి** మంచిర్యాలను విద్య, వైద్యానికి హబ్ గా మారుస్తానని , మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్ పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్ లో ఆర్టీసీ బస్టాండ్, శ్రీ విశ్వనాథ ఆలయం పునర్నిర్మాణం నమూనా లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పుర ప్రముఖుల వీక్షణం కోసం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... ఆర్టీసీ డిపోను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని తెలిపారు. సుమారు రూ. 30 కోట్లతో అన్ని హంగులతో బస్టాండ్ నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం తొమ్మిది ఉన్న ప్లాట్ ఫామ్స్ నవీనకరణలో భాగంగా 18 ప్లాట్ ఫామ్ గా నిర్మించనున్నట్లు తెలిపారు. విశ్రాంతి గదులు, మినీ థియేటర్, షాపింగ్ మాల్ తదితర సౌకర్యాలు ప్రయాణీకులకు కల్పించనున్నామని చెప్పారు.పురాతన శ్రీ విశ్వనాథ ఆలయంను పునర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా దేవాదాయ శాఖ వాస్తుశిల్పి స్థపతి సూచనల మేరకు దేవాలయ నిర్మాణం జరుగుతుందన్నారు. పుష్కరాల వరకు మాత్రం శివుడిను ఆలయం పూర్తి చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

**సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మాఫీ**

సింగరేణిలో కార్మికులకు ఆదాయపు పన్ను మాఫీ చేయాలన్న తన విన్నపాన్ని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. అధికారులకు ఆదాయం పన్నును యాజమాన్యం ఎలా భరిస్తుందో కార్మికులకు అదే వర్తింపచేయాలని కోరిన మేరకు ఆమోదం లభించిందని తెలిపారు. మెడికల్ బోర్డు కొత్తగూడెంలో కాకుండా ఏరియాల వారిగా ఏర్పాటు చేసి అదే రోజు రిజల్ట్ విడుదల చేస్తే అవినీతికి ఆస్కారం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ , మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్ , మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్,మంచిర్యాల జిల్లా =ూా మెంబర్ అంకతి శ్రీనివాస్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్లు రామగిరి బానేష్, అక్కల వెంకటేశ్వర్లు, మంచిర్యాల జిల్లా ×చీఖజ అధ్యక్షులు పూదరి తిరుపతి, చాంబర్ ఆఫ్ కామర్స్ గుండ సుధాకర్, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు సర్పంచ్ నలిమెల రాజు, లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, జిల్లా =ూ=ూ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, సింగిల్ విండో చైర్మన్లు, నాగభూషణం, ముత్యాల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్లు , ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దిలావర్‌పూర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- శైలపుత్రి అలంకారంలో దర్శనమిచ్చిన రేణుక ఎల్లమ్మ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. భక్తులతో సందడిగా మారిన దేవాలయాలు

**దిలావర్‌పూర్, అక్టోబర్ 11 (జనం సాక్షి):** దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శరన్నవరాత్రులను పురస్కరించుకొని గ్రామంలోని పలు దేవాలయాల వద్ద మండపాలు ఏర్పాటు చేసి దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. తొలిరోజు కలశ స్థాపనతో ఉత్సవాలకు అంకురార్పణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. దుర్గాదేవి తొమ్మిది రూపాల్లో మొదటి రూపమైన శైలపుత్రి దేవిని పర్వతరాజు హిమవంతుని కుమార్తెగా పురాణాలు వర్ణిస్తాయి. వృషభ వాహనంపై ఆశీనురాలై, ఒక చేతిలో త్రిశూలం, మరో చేతిలో కమలాన్ని ధరించి, శిరస్సుపై చంద్రవంకతో విరాజిల్లే శైలపుత్రి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామంలోని యువత దుర్గాదేవి మాలలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ అలంకారాల్లో పూజిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు



భక్తులు సిద్ధమయ్యారు. అమ్మవారిని నిష్ఠతో ఆరాధిస్తే సుఖసంతోషాలు కలిగి, మనోవాంఛలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శైలపుత్రి అలంకరణలో రేణుక ఎల్లమ్మ దుర్గాదేవి మాలధారణలో భక్తులు.



# వైభవంగా ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 11 (జనంసాక్షి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 2026 పరాభవ నామ సంవత్సర శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ప్రారంభింపబడ్డాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్థన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోదకాలు, ఔషదులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన అనందాన్ని కలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాననసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ దంపతులకు ఆలయ ఈఓ రామల సునీత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ రోజ భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి ఆరాధించిన పిమ్మట నవరాత్ర యాగంలో మొదటి రోజుకు విహితమైన వరాహ పురాణాంతర్గత నవదుర్గా క్రమాన్ని అనుసరించి అమ్మవారికి ఉదయం శైలపుత్రీ క్రమంలోనూ సాయంకాలం బోధాయనోక్త వైదికాగమ సూత్రాన్ననుసరించి సాయంకాలం యోగనిద్రాదుర్గా క్రమంలో పూజారాధనలు జరిపి, ఉదయం అమ్మవారిని వృషభ వాహనం మీద, సాయంకాలం మృగవాహనం మీద ఊరేగించారు. వృషభవాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్ని వీడి మనన్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. అట్లే బాలాత్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసురీ శక్తులను దూరం చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు సకలార్థసిద్ధి కలుగుతుంది. నవదుర్గలలో మొదటి అవతారమైన శైలపుత్రియొక్క మహిమలు, శక్తులు అనంతములు. మొదటి దినమున యోగులు ఉపాసన ద్వారా మనస్సును మూలాధార చక్రమున స్థిరపరుస్తారు. దీనితోటే వారి యోగ సాధనములు ఆరంభమౌతాయి. యోగనిద్రా దుర్గా ఆరాధన వల్ల మనిషికి అజాణజ్యము తొలగిపోయి కుండలినీ శక్తి జాగృతమౌతుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకుడికి ఈ లోకంలో తిరుగుండదు. నవరాత్ర ఉత్సవమలలో ఈ రోజు ఉభయదాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త బాసాని విశ్వపకాష్- శోభ దంపతులు, డా॥ బాసాని సాయివీక్షిత్ రాజ్- డా॥ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, విహాష్ రాజ్, హైదరాబాదు వాస్తవ్యులు దొంతుల కృష్ణారెడ్డి-సుధా దంపతులు, ప్రపుల్రాజ్ సింగ్, నీలం సింగ్, తోట కిరణ్ కుమార్-కీర్తి దంపతులకు పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదపారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శతచండీ యాగం, మహారుద్రయాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మీయాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతీ యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్యశారదా దేవీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. మరియు పలువురు న్యాయమూర్తులు కూడా దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రతినిత్యం నిర్వహించే అన్నదానం గూర్చి హైదరాబాద్ వాస్తవ్యులు పొన్నలూరి వెంకటసుబ్రహ్మణ్యం రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 1,50,000/-ల వ్యయంతో వంట పాత్రలు ఖరీదు చేసి దేవస్థానమునకు ఈవో గారి సమక్షంలో అందజేయుట జరిగినది.

# కుబీర్ మండలంలో వైభవంగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

- మొదటి రోజు శైలపుత్రి దేవిగా అమ్మవారి దర్శనం
- వేద మంత్రాల మధ్య మండపాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపన



**కుబీర్, అక్టోబర్ 11, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆశ్వయుజ మాస శుక్ల పక్ష పాడ్యమిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు, భక్తులు ఉదయాన్నే ఘటస్థాపన పూజలు నిర్వహించి నవరాత్రి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల మొదటి రోజైన ఆదివారం నాడు ఆయా ఆధ్యాత్మిక మండపాలలో వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి విగ్రహాలను భక్తిభావంతో ప్రతిష్ఠించారు. శరన్నవరాత్రుల ప్రథమ దినాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు జగన్మాతను 'శైలపుత్రి' (బాల త్రిపుర సుందరి) దేవిగా నయనానందకరంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. లోక కల్యాణార్థం, మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాబోయే తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా సాగనున్నాయని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో శరవన్నవ రాత్రులు



**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గంలో ఆదివారం శరవన్నవ రాత్రులు భక్తి శ్రద్ధలతో ప్రారంభం అయ్యాయి. అమ్మవారి ఆగమానం సందర్భంగా భక్తుల కోలాహలం కనిపించింది. అమ్మవారికి పల్లకి సేవ చేస్తూ, శోభయాత్ర నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఆగమానం నిర్వహించారు. కోలాటం, భక్తి గీతాలు, నృత్యాలతో వేడుకగా అమ్మవారిని ప్రతిష్ఠించారు. బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్, నెన్నెల, కన్నెపల్లి, బిమిని, వేమనపల్లి మండలాల్లో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు ఈ నవరాత్రుల్లో బాలా త్రిపురసుందరి, అన్నపూర్ణ, గాయత్రి, లలితా త్రిపురసుందరి, మహాలక్ష్మి, సరస్వతి, దుర్గాదేవి, మహిషాసురమర్దిని, రాజరాజేశ్వరి రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఈనెల 21న అమ్మవారి శోభయాత్ర నిమజ్జనం చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



# ఘనంగా రక్తదాన శిబిరం

## 18వ సారి రక్తదానం చేసిన బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి ఏముర్ల ప్రదీప్




**తాండూర్, అక్టోబర్ 11(జనం సాక్షి)** నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా మరియు ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల సుదీర్ఘ విజయవంతమైన పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని తాపీ సంఘం భవనంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరు వెంకటేశ్వర్ గౌడ్ విచ్చేశారు. ఈ శిబిరంలో బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి ఏముర్ల ప్రదీప్ విజయవంతంగా తన 18వ రక్తదానాన్ని పూర్తి చేశారు. ప్రదీప్ సామాజిక బాధ్యతను గుర్తిస్తూ, బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరు వెంకటేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ గారి సుపరిపాలన స్ఫూర్తితో సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు మరియు తాపీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# జమ్మి మొక్కను నాటిన గ్రామ సర్పంచ్ రమేష్



**చెన్నారావుపేట, అక్టోబర్ 11( జనం సాక్షి):** మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలోని చంద్రు తండా హనుమాన్ ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్ జమ్మి మొక్కను నాటారు. దసరా పండుగ వేళ గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా ఆదివారం జమ్మి మొక్కను నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్, చందూలాల్, పాషా, హుజూర్, యాకూబ్, వెంకన్న, బాలాజీ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## శ్రీ బాలత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం



**మంగపేట, అక్టోబర్ 11(జనం సాక్షి)** మండలవ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. తొలి రోజున దుర్గామాత అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమివ్వడంతో అమ్మవారి మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని మంగపేట, చెరుపల్లి, తిమ్మంపేట, రాజుపేట తదితర గ్రామాల్లో ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలను అంగరంగ వైభవంగా ప్రతిష్టించారు. చెరుపల్లి గ్రామంలోని శ్రీ కోదండ రామాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన పూజారి కంచిభట్ల మణికంఠ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి తొలి రోజున విశేష పూజలు, అభిషేకాలు జరిపించారు. శరన్నవరాత్రుల మొదటి రోజు కావడంతో దుర్గామాత అమ్మవారు జగన్మాత అయిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం రోజే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## పండుగల వేళ పచ్చదనానికి పెద్దపీట

### పాత మగ్దుంపురం గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్



**చెన్నారావుపేట, అక్టోబర్ 11 ( జనం సాక్షి ):** మండల పరిధిలోని పాత మగ్దుంపురం గ్రామంలోని నెక్కొండ--నర్సంపేట ప్రధాన రహదారి డివైడర్‌లో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ఆదివారం పూల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉపసర్పంచ్ అలువాల శ్రీనివాస్ లు మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్ణాకర్ మాట్లాడుతూ పండుగల వేళ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్రధాన రహదారి డివైడర్‌లో పూల మొక్కలు పెరిగి పుష్పాలతో విరబూస్తే రహదారికి మరింత అందం చేకూరుతుందని పేర్కొన్నారు. పచ్చని చెట్లు, పూల మొక్కలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడటమే కాకుండా ప్రయాణికులకు, గ్రామస్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాభివృద్ధిలో భాగంగా పరిశుభ్రత, పచ్చదనానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్టూరి లక్ష్మణచారి, జన్ను రమేష్, షేక్ హసీనా బొత్త, పంచాయతీ సిబ్బంది కల్వచర్ల సాంబయ్య, నాంపల్లి కొమురయ్య, నాంపల్లి ఐలుమల్లు, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీయూ డబ్ల్యూ జె హెచ్-143 భూపాలపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా దాసారపు ప్రశాంత్ ఎన్నిక



**టేకుమట్ల అక్టోబర్ 11 జనంసాక్షి** టియుడబ్ల్యూ జే హెచ్-143 భూపాలపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి గా టేకుమట్ల మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దాసారపు ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆదివారం రేగొండ మండలంలోని కొడవటంచ లో జిల్లా కమిటీ కన్వీనర్ మంతెన సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ ఎన్నుకున్నారు. కాగా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ప్రశాంత్ మాట్లాడుతూ... సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన పై నమ్మకంతో ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాసవి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా దేశ్ నరేష్ నియామకం

### తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మినారాయణ



...దూరు,అక్టోబర్11(జనంసాక్షి) ...హబూబాబాద్ జిల్లా గూడూరు ...ండల కేంద్రానికి చెందిన దేశ్ ...ేష్ ను వాసవి సేవాదళ్ రాష్ట్ర ...ర్యదర్శిగా నియమిస్తున్నట్లు ...ంగాణ ఆర్య వైశ్య మహాసభ ...్యక్షులు అమరావది ...్మీనారాయణ తెలిపారు. ...ంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ...హాసభ వాసవి సేవాదళ్ నూతన ...ర్యవర్గము 2026-2028 ...వత్సరముల పదవీకాలనికి ...యమించినట్లు ...ఈ రెండు సంవత్సరాల కాల పరిమితిలో మహాసభ అభివృద్ధికి,మన సంఘీయుల అభ్యున్నతికి నేను చేపట్టే అన్ని కార్యక్రమాలకు మీ సంపూర్ణ సహాయ, సహకారాలు అందించి, ఆర్యవైశ్య జాతి ఆర్థిక,సామాజిక,రాజకీయ వైభవమును మరియు మహాసభ సభ్యత్వమును పెంపొందించుటకు కృషి చేస్తారని ఆశిస్తున్నాను అని తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ తెపారు. ఈసందర్బంగా దేశ్ నరేష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకము ఉంచి నాకు ఈ పదవి ఇచ్చిన ఆర్యవైశ్య రాష్ట్ర, జిల్లా, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ కొండ్లె, కోశాధికారి గణేష్ గుప్తా, ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీశంకర్,అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్, కార్యదర్శి నాళ్ల లక్ష్మినర్సింహా రావు, బోనగిరి ప్రసాద్,బోనగిరి గిరిధర్ గుప్త, నాళ్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టం పటిష్ట అమలుకై ట్రైబల్ అడ్వయిజర్ కౌన్సిల్‌లో తీర్మానం చేయాలి

### జీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 11(జనం సాక్షి ):-** 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ఆదివాసి ఎమ్మెల్యేలు టి ఏ సి(ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్) లో తీర్మానం చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొరడిమాండ్ చేశారు. ఆదివారం వెంకటాపురం రోడ్డు భవనాల అతిథి గృహం నందు ఆయన మీడియాతో మాట్లాడారు. 1/70 చట్టాన్ని గిరిజనేతరులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, కనీసం నేటికీ ఆదివాసి ఎమ్మెల్యేలు ఆ చట్టాన్ని పటిష్ట అమలు చేయాలని మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆదివాసీల చట్టం ఉండటం వల్లనే, ఆదివాసి రిజర్వేషన్ వల్లనే ఆదివాసి ఎమ్మెల్యేలుగా గెలుపొందారన్నారు. ఆ చట్టాన్ని రద్దు చేయాలని మాట్లాడుతుంటే ఆదివాసి ఎమ్మెల్యేలు నిద్రమత్తులో ఉన్నారా?" అని సూటిగా ప్రశ్నించారు. ఆదివాసి చట్టాల అమలు కోసం ఆదివాసి సంఘాలు పోరాటాలు చేస్తుంటే, ఆదివాసి ఎమ్మెల్యేలకు చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 3 రద్దు కావడంలో ఆదివాసి ఎమ్మెల్యేల వైఫల్యం పూర్తిస్థాయిలో ఉందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 1/70 చట్టాన్ని అమలు చేయాలని ఆదివాసి ఎమ్మెల్యేలు మాట్లాడకపోతే ఆదివాసి జాతిలో జాతి ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని, ఆదివాసి జాతికి ద్రోహం చేస్తున్న ఆదివాసి ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 14న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆదివాసీలకు పిలుపునిచ్చారు.

## ఆడుదాం గెలుద్దాం ఆరోగ్యంగా ఉందాం

- వెంకటాపురంలో ప్రీమియర్ లీగ్ సీజన్-03
- క్రీడలు ప్రారంభించిన సీఐ ముత్యం రమేష్



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 11(జనం సాక్షి ):-** చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటే... క్రీడా మైదానమే సరైన మార్గం అంటూ యువత ఉద్దేశించి సిఐ ముత్యం రమేష్ అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాని, ఆరోగ్యంగా ఉండడానికి, నైపుణ్యాలను వెలుగు తీయడానికి దోహదపడతాయని తెలియజేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కాఫెడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న వెంకటాపురం ప్రీమియర్ లీగ్ (విపిఎల్) సీజన్-03 ను సీఐ ముత్యం రమేష్ రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించి నట్లు నిర్వహణ కమిటీ తెలిపారు. క్రీడలు వ్యక్తిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని, క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. యువత ఎవరూ చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలు దోహదపడతాయని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**విపిఎల్ బహుమతుల వివరాలు:**

ఈ టోర్నీలో గెలుపొందిన వారికి

- ప్రథమ బహుమతి: రూ. 55,555/-
- ద్వితీయ బహుమతి: రూ. 33,333/-
- తృతీయ బహుమతి: రూ. 22,222/-
- నాల్గవ బహుమతి: రూ. 11,111/-

ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు, వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి, పిఏ సిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు, మన్యం సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## కడెం పెద్దూర్‌లో భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

- బంగారు, వెండి నగలు స్వాధీనం
- నిందితుడు అరెస్టు రిమాండ్కు తరలింపు



**కడెం: అక్టోబర్ 11(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్దూర్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం పూస గణేష్ ఇంట్లో జరిగిన బారీ చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖానాపూర్ సీఐ కే .సత్యనారాయణ, కడెం ఎస్ఐ పి.సాయి కిరణ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం కడెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు కేసు వివరాలను వెల్లడించారు .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దూర్ గ్రామానికి చెందిన గుండబోయిన ముత్యాలు, అదే గ్రామానికి చెందిన పూస గణేష్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేని విషయాన్ని గమనించాడు. దీంతో గత గురువారం రాత్రి గణేష్ ఇంటి తాళాన్ని వాటర్ హీటర్‌తో కాల్చి ఇంట్లోకి చొరబడ్డాడు. అనంతరం బీరువాలో ఉన్న 36 గ్రాముల బంగారు ఆభరణాలు, 650 గ్రాముల వెండి ఆభరణాలను దొంగిలించాడు. మరుసటి రోజు చోరీ చేసిన నగలను విక్రయించేందుకు ఖానాపూర్‌లోని పలు నగల దుకాణాలకు వెళ్తున్న సమయంలో పోలీసులు పక్కా ప్రణాళికతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు గతంలోనూ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి చోరీకి గురైన 36 గ్రాముల బంగారు ఆభరణాలు, 650 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సత్యనారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. ప్రతిగ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నిఘా వ్యవస్థ బలోపేతానికి పోలీసులకు సహకరించాలని సీఐ, ఎస్ఐ కోరారు. ఈ కేసును ఛేదించడంలో ప్రత్యేక కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ జగ్మల్, కానిస్టేబుల్ భీమ్రావు, ఇతర పోలీసు సిబ్బందిని సీఐ అభినందించి ప్రోత్సాహకాన్ని అందజేశారు.

## ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

### 118 మంది రోగులకు వైద్య పరీక్షలు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 11(జనంసాక్షి):** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం ఓమ్ని హాస్పిటల్, కూకట్‌పల్లి వారి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (అడ్మిన్) డాక్టర్ ఎం. మధుకుమార్ ఆధ్వర్యంలో, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్డియాలజీ, యూరాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, నెఫ్రాలజీ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని 118 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వైద్య సలహాలు, చికిత్సా సూచనలు అందించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ శిబిరాన్ని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం.డి. మదర్ సాహెబ్, మ్యాట్రన్ టి. విజయలక్ష్మి, ఓమ్ని హాస్పిటల్ వైద్య నిపుణులు, ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి హద్దులు.. గాలికి వదిలేశారా?

- రోడ్డు వెడల్పు పనుల్లో భూముల సరిహద్దులపై అనుమానాలు..
- 20 ఏళ్ల క్రితమే ఏర్పాటు చేసిన ఎస్సిసిఎల్ పిల్లర్లు ఎక్కడ?
- మున్సిపల్, సింగరేణి అధికారుల తీరుపై స్థానికుల ప్రశ్నలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు కొత్త వివాదానికి తెరలేపుతున్నాయి. పట్టణ అభివృద్ధి పేరుతో చేపడుతున్న పనుల్లో సింగరేణి సంస్థ భూముల హద్దులను అధికారులు పరిగణనలోకి తీసుకుంటున్నారా? లేక హద్దుల సంగతి పక్కనపెట్టి పనులు కొనసాగిస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంబేద్కర్ సెంటర్ నుంచి సుభాష్ కాలనీ వరకు గతంలో సింగరేణి ఏర్పాటు చేసిన ఎస్సిసిఎల్ హద్దు పిల్లర్లు ఉండగా, ప్రస్తుతం వాటి ఆధారంగా పనులు జరుగుతున్నాయా లేదా అన్న దానిపై స్పష్టత కరువైంది. కొన్ని చోట్ల హద్దులు దాటి నిర్మాణాలు ఉన్నాయన్న ఆరోపణలు, మరికొన్ని ప్రాంతాల్లో హద్దు పిల్లర్లు కనిపించకపోవడం స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది.

**20 ఏళ్ల నాటి హద్దులకు ఇప్పుడేం జరిగింది?**

సుమారు రెండు దశాబ్దాల క్రితమే సింగరేణి సంస్థ తన భూముల సరిహద్దులను గుర్తించేందుకు ఎస్సిసిఎల్ అని రాసి ఉన్న హద్దు పిల్లర్లను ఏర్పాటు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆ హద్దుల పరిస్థితి చర్చనీయాంశంగా మారింది. హద్దు పిల్లర్లు ఎక్కడెక్కడ ఉన్నాయి? వాటి ఆధారంగా భూముల సరిహద్దులను నిర్ధారించారా? ఏవైనా పిల్లర్లు తొలగిస్తే ఎవరు తొలగించారు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**అభివృద్ధి పేరుతో హద్దులు చెరిగిపోతున్నాయా?**

రోడ్ల విస్తరణ ప్రజలకు అవసరమే. అయితే ప్రభుత్వ రంగ సంస్థకు చెందిన భూముల సరిహద్దులను అధికారికంగా నిర్ధారించకుండా పనులు చేపడితే భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తే ప్రమాదం ఉంది. సింగరేణి భూములు ఎక్కడి వరకు ఉన్నాయి? రోడ్డు విస్తరణలో ఎంత మేర భూమి వినియోగంలోకి వస్తోంది? పనులకు ముందు సంబంధిత రికార్డులను పరిశీలించారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. హద్దులు దాటినట్లు వస్తున్న ఆరోపణలు నిజ మా కాదా అన్నది క్షేత్రస్థాయి పరిశీలనతో తేల్చాల్సి ఉంది.

**సింగరేణి అధికారుల బాధ్యత ఏది?**

తమ సంస్థ భూముల పరిరక్షణ బాధ్యత సింగరేణి అధికారులపై కూడా ఉంది. గతంలో ఏర్పాటు చేసిన హద్దు పిల్లర్ల పరిస్థితిని పరిశీలించారా? వాటి తొలగింపుపై ఏమైనా ఫిర్యాదులు అందాయా? భూముల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరోవైపు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న మున్సిపల్ అధికారులు సింగరేణి భూముల సరిహద్దులను అధికారిక రికార్డులతో సరిపోల్చిన తర్వాతే పనులు చేపడుతున్నారా అన్నది స్పష్టం చేయాల్సి ఉంది.

**సంయుక్త సర్వే నిర్వహిస్తేనే స్పష్టత..**

ఈ వివాదానికి తెరదించాలంటే మున్సిపల్, సింగరేణి అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది. పాత భూ రికార్డులు, మ్యాపులు, గతంలో ఏర్పాటు చేసిన ఎస్సిసిఎల్ హద్దు పిల్లర్లను పరిశీలించి అసలు సరిహద్దులను గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. హద్దులు దాటి నిర్మాణాలు చేపట్టినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, తొలగించిన హద్దు గుర్తులను తిరిగి ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చాల్సిన అభివృద్ధి పనులు భూ వివాదాలకు కారణం కాకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన హద్దు పిల్లర్ల అంశం ఇప్పుడు తెరపైకి రావడంతో సంబంధిత అధికారులు స్పందిస్తారా? సంయుక్త సర్వే నిర్వహించి వాస్తవాలను వెల్లడిస్తారా? లేక అనుమానాల మధ్యే రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

- బాధిత కుటుంబానికి శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ 3వేలు ఆర్థిక సాయం



**వంగపేట, ఆక్టోబర్ 11(జనంసాక్షి) :** మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన తోటమళ్ళ నరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్ ఆదివారం బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఆ కుటుంబానికి 3 వేల రూపాయల నగదును ప్రస్తుత సభ్యుల ద్వారా మా కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనందించడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం



**పాలకుర్తి. అక్టోబర్ 11 (జనంసాక్షి) :** పాలకుర్తి మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం. స్వయంభు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానంలో, అదేవిధంగా శాంతినగర్ కాలనీలో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారలు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శాంతినగర్లో నిర్వహించిన అమ్మవారికి అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## లక్నవరం గోవిందరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బత్తిని వెంకట్



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** లక్నవరం-గోవిందరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బత్తిని వెంకట్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గోవిందరావుపేట రైతు వేదికలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని వెంకట్(సాక్షి), ప్రధాన కార్యదర్శిగా సామ బుచ్చిరెడ్డి (నవతెలంగాణ) ఉపాధ్యక్షుడిగా పగడాల వాసు రెడ్డి(ఆంధ్రప్రభ), కోశాధికారిగా తుక్కాని ఎల్లారెడ్డి(మన తెలంగాణ), సంయుక్త కార్యదర్శిగా కళ్లెం రవీందర్ రెడ్డి (వార్త)ఎన్నికయ్యారు.

ఎన్నికల పరిశీలకులుగా ఆకుల యుగేందర్(ఈనాడు), నెక్కంటి సునీల్ (ఆంధ్రజ్యోతి) వ్యవహరించారు. సమావేశంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తిని వెంకట్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రెండోసారి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. సభ్యుల సహకారంతో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడెం సారంగపాణి ( నమస్తే తెలంగాణ), నర్ర రఘువీర్ (టీవీ9), జన్నారపు రమేష్ (6టీవీ), సతీష్ (టీవీ 5), మొలుగూరి సంపత్ (ప్రజా దర్బార్), పగడాల శ్రీకాంత్ (ప్రజాపక్షం), గొల్లపెల్లి శ్రీకాంత్ (ప్రజావాణి), చాందు పాషా( జనంసాక్షి), యోగి (పీపుల్స్ డైరీ) తదితరులు పాల్గొన్నారు.

## గట్టమ్మ ను దర్శించుకున్న ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

**ములుగు ప్రతినిధి, అక్టోబర్11(జనం సాక్షి):** ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో ఘట్టమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, కోశాధికారి ఎలగందుల మోహన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్,ఉపాధ్యక్షులు అక్కల రఘుగోత్తం,మాజీ కోశాధికారి సీనియర్ రైస్ మిల్లర్ ఆర్.విజేందర్ లతో కలిసి రైతు మిల్లర్ల అందరూ గట్టమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## శ్రీశైల పుత్రి అవతారంలో దుర్గామాత దేవి



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 11 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద శ్రీమాతా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని శ్రీశైలపుత్రి అవతారంలో తాండ్ర శేఖర్ శర్మ,ఉద్భవ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా అలంకరించి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ అధ్యక్షుడు గడ్డం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రంజిత్, కోశాధికారి గడ్డం విష్ణు శంకర్ ,ముఖ్య సలహాదారు బంగ్లా శ్రీనివాస్, కమిటీ బాధ్యులు వేల్ల సురేందర్, ఏదునూరి సతీష్, పొన్న గౌతం, గట్టు వంశీ ,గట్టు తరుణ్, వనం దిలీప్, పులి వినయ్ కుమార్ ,ఇల్లందుల రాజు, పులి సాయి, కాలువ శ్రీకేష్ ,గట్టు కౌశిక్, పొన్న శ్రీకాంత్ నంగునూరు విష్ణు, గట్టు శ్రవణ్ , కొండ వెంకటేష్ ,ఎలబోయిన కుమారస్వామి, కొయ్యడ ప్రమోద్ పాల్గొన్నా రు.

## ప్రజా రవాణాపై ఆంక్షలు సిగ్గు చేటు

**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి) :** ప్రజా రవాణాపై ఆంక్షలు విధించి, ?రాజ్యాంగ హక్కులను కాలరాయడం ప్రధాని మోడీకే చెల్లిందని ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ పౌరుడి ఓటు హక్కును కాలరాస్తున్న ఎస్ఐఆర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ఇందుకు ప్రధాన బాధ్యులైన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రజా ఆందోళన మార్చ్‌లో పాల్గొనేందుకు వస్తున్న ప్రజలపై ముందస్తు నిర్బంధాలు విధించడం హేయమన్నారు.

## జనగామకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, అక్టోబరు 11(జనంసాక్షి)** జనగామ జిల్లాను ఏర్పాటు చేసి 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్షీరాభిషేకం చేశారు. అనంతరం పాలకుర్తిలో మోటార్ సైకిల్ ర్యాలీని దయాకర్రావు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి వినయ్ రావు. పసునూరి నవీన్, నల్ల నాగిరెడ్డి, పుస్కూరి శ్రీనివాసరావు, సర్పంచులు బానోతు మహేందర్, పోశాల వెంకన్న, కమ్మగాని విజయ. గణపురం రేణుక-సురేష్. పసులాది యాకస్వామి, గడ్డం కిరణ్కుమార్. తిరుపతి, బొమ్మగాని కొమరయ్య, మాటూరి యాకయ్య, కారు పోతుల వేణు, చింతకింది ఉపేందర్. గాదపాక కిరణ్. జరుపుల బాలు నాయక్. దొంత మల్ల గణేష్. తదితరులు పాల్గొన్నారు.